# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
**(UGC - AUTONOMOUS)**

**Report on**

## National Level Technical Symposium "GMOCS-2K16"

**Organized by Dept. of CSE - MITS**

**13 April 2016**




**Submitted by:** **Dr. V. Hanuman Kumar, Assoc. Professor, Dept. of Computer Science & Engg.**

A National Level Technical Symposium **"GMOCS-2K16"** is held at Madanapalle Institute of Technology & Science, organized by department of CSE on 13th April, 2016. The symposium was inaugurated by the chief guest Dr. S. VASUNDRA, Professor & Head, Department of CSE, JNTUACE, Ananthapuramu, Vice Principal Dr. B. Rama Kumar, Co-ordinator Dr. M. Sreedevi & Convener Dr. V. Hanuman Kumar.

The GMOCS-2K16 encompassed Technical Paper Presentation, Code Debugging, Project Expo. & Animated Short Films. Totally **120 members** participated with all over the events of the symposium from different colleges. The technical paper are presented on different domains of Computer Science such as Big Data, High Performance Computing, Internet of Things, Next Generation of Networks, Swarm Intelligence, Sixth Sense Pots, Soft Computing, Maths in CSE. All the accepted/presented papers were technically strong and with acceptable similarity index. Dr. A. Subramanyam, Professor & Head, Dept. of CSE, AITS, Rajampet., Dr. R. Praveen Sam, Professor, Dept. of CSE, GPREC, Kurnool., are designated as jury members and judges to assess the technical elements flawlessly.

"GMOCS-2K16"- Glittering Minds of Computer Science 2K16 provided a platform to promote scientific and educational activities towards the advancements of the theory and practice of computer engineering and technology fields and related art and sciences as emerging trends in computer science .

**Paper Clips:**

## సృజనాత్మకతతో కొత్త అధ్యాయాలకు నాందిపలకాలి

**జేఎన్‌టీయూ ప్రొఫెసర్ వసుంధర**




విశాఖపట్నం-కురబలకోట : విద్యార్థులు ప్రతి విషయంలోనూ సృజనాత్మకత, వినూత్న ఆలోచనలతో కొత్త అధ్యాయాలకు నాంది పలకాలని జేఎన్‌టీయూ ప్రొఫెసర్, సీఎస్‌ఈ హెడ్ డాక్టర్ ఎస్.వసుంధర పిలుపునిచ్చారు. స్థానిక మిట్స్ కళాశాలలో బుధవారం కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం జాతీయస్థాయిలో టెక్నికల్ సింపోజియం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు దిన దినాభివృద్ధి చెందుతున్న టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలన్నారు. భవిష్యత్ ప్రపంచం అంతా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బిగ్ డేటా మొదలైనవాటిపై ఎక్కువ పరిశోధనలు జరుగుతున్నాయని, ఉద్యోగ అవకాశాలు ప్రపంచ వ్యాప్తంగా ఉంటాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి పరిశోధనా పత్రాలను వివరించారు. వందమంది విద్యార్థులు వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా డా. ఎ.సుబ్రమణ్యం, డా. ప్రవీణ్‌శ్యామ్ వ్యవహరించారు. కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డా. రామ్‌కుమార్, సీఎస్‌ఈ విభాగాధిపతి డా. ఎం.శ్రీదేవి, కన్వీనర్ డా. హనుమంత కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశోధనరంగంలో రాణించాలి




సమావేశంలో మాట్లాడుతున్న వసుంధర

**కురబలకోట:** విద్యార్థులు పరిశోధన రంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డాక్టర్ వసుంధర పేర్కొన్నారు. అంగళ్లులోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో జాతీయ వర్క్‌షాప్ జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు కొత్త పరిశోధనలకు నాంది పలకాలన్నారు. ఈ సందర్భంగా పలు ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పరిశోధనాపత్రాలను సమర్పించగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సీ.యువరాజ్, డాక్టర్ ఎ.సుబ్రహ్మణ్యం, ప్రవీన్‌శ్యామ్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 14 April 2016
epaper.andhrajyothy.com/c/9705248

## టెక్నాలజీపై అవగాహన

**కురబలకోట:** ప్రతి విద్యార్థి కమ్యునికేషన్ స్కిల్స్‌తో పాటూ దినదినాభివృద్ధి చెందుతున్న టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని అనంతపురానికి చెందిన జెఎన్‌టియు ప్రొఫసర్ ఎస్. వసుంధర అన్నారు. బుధవారం అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్‌ఇ కంప్యూటర్స్ అండ్ సైన్స్ విభాగం వారు జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోయిజం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయంలోనూ క్రియేటివిటితో కొత్తగాఆలోచించి కొత్త అధ్యయనాలకు నాంది పలకాలన్నారు.

ప్రజాశక్తి చిత్తూరు Thu, 14 April 2016
epaper.prajasakti.com/c/9705294

## ఆధునికతకు అధిక ప్రాధాన్యం

**కురబలకోట, న్యూస్‌టుడే:** ఇంజినీరింగ్ విద్యలో ఆధునికతకు ప్రాధాన్యం ఇవ్వాలని జేఎన్‌టీయూ ఆచార్యులు డాక్టర్ వసుంధర అభిప్రాయపడ్డారు. సీఎస్‌ఈ విభాగం ఆధ్వర్యంలో బుధవారం 'మిట్స్‌లో ఇంజినీరింగ్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటర్ సైన్స్' పేరుతో జాతీయస్థాయి సాంకేతిక సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఎప్పటికప్పుడు కొత్తపుంతలు తొక్కుతోందన్నారు. అందుకు తగిన విధంగా విద్యార్థులు నైపుణ్యతను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బిగ్‌డేటాపై పరిశోధనలు అధికంగా జరుగుతున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు ఇప్పటి నుంచే వాటిపై పరిజ్ఞానాన్ని పెంచుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్, విభాగాధిపతి ఎం శ్రీదేవి, కన్వీనర్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సు నిర్వహిస్తున్న మిట్స్ కరస్పాండెంట్




జాతీయ సదస్సులో మాట్లాడుతున్న అనంతపురం జెఎన్‌టియు ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ ఎస్. వసుంధర

**మదనపల్లె ప్రతినిధి ఏప్రిల్ 13 (ఐఎన్ఎన్)** తరచు జాతీయ, అంతర్జాతీయ సదస్సులు నిర్వహిస్తున్న మిట్స్ కళాశాల కరస్పాండెంట్, డాక్టర్ నాదెళ్ళ విజయభాస్కర చౌదరి అభినందనీయుడని అనంతపురం జెఎన్‌టియు ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ ఎస్. వసుందర అన్నారు. మదనపల్లె మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఈ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము వారు బుధవారం జాతీయ స్థాయిలో ఒక రోజు టెక్నికల్ సింపోయిజంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం జెఎన్‌టియుకు చెందిన ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ ఎస్. వసుందర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయంలోను క్రియేటివిటీ మరియు ఇనోవేటర్‌గా ఆలోచించి కొత్త విషయాలను ఆవిష్కరించడానికి నాంది పలకాలని అన్నారు. ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు దినదినాభివృద్ధి చెందుతున్న టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. భవిష్యత్ ప్రణాళిక అంతా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బిగ్ డేటా మొదలైన వాటిపై ఎక్కువ పరిశోధనలు జరుగుతున్నాయని అన్నారు. ఉద్యోగావకాశాలు ఇండియా మరియు విదేశాలలో చాలా వరకు ఇందులో ఉంటాయని అన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండినే వాటిపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న మిట్స్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ నాదెళ్ళ విజయ భాస్కర్ చౌదరిని తాను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సదస్సులలో పాల్గొనడం వలన నూతన సాంకేతిక విధానాలను గురించి విద్యార్థులు తెలుసుకోవడానికి, స్ఫూర్తిని పొందడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి పరిశోధనా పత్రాలను వివరించారు. సుమారు వంద మంది విద్యార్థులు వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి విచ్చేసి ఈ సదస్సులో పాల్గొన్నారు. పరిశోధనా పత్రాల ద్వారా ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు మరియు ధృవ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్, సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ యం. శ్రీదేవి, కన్వీనర్ డాక్టర్ హనుమాన్ కుమార్, న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ ప్రవీణ్ శ్యాం తదితరులు పాల్గొన్నారు



జాతీయ సదస్సులో పాల్గొన్న వివిధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు